# U.P. రాష్ట్రం మరియు ఇతరులు

# వర్సెస్

# మనీషా ద్వివేది మరియు మరొకరు

# ఆగష్టు 31, 2001

# [సయ్యద్ షా మహమ్మద్ ఖాద్రి మరియు S.N. ఫుకాన్, న్యాయమూర్తులు]

భారత రాజ్యాంగం, 1950:

ఆర్టికల్ 136-అప్పీలు చేయడానికి ప్రత్యేక అనుమతి కోసం పిటీషను-హైకోర్టు ముందు పెండింగులో ఉన్న రిట్ పిటిషన్లో జారీచేసిన మధ్యవర్తిత్వ ఉత్తర్వులకు వ్యతిరేకంగా దాఖలు చేయబడింది-కోర్టు ప్రక్రియలో స్పష్టమైన అన్యాయం లేదా దుర్వినియోగాన్ని నివారించడానికి ప్రత్యేక పరిస్థితులలో తప్ప, వ్యాజ్యకాలీన ఉత్తర్వులకు సంబంధించి ఆర్టికల్ 136 కింద సుప్రీంకోర్టు సాధారణంగా తన అధికార పరిధిని ఉపయోగించదు-జోక్యానికి హామీ ఇచ్చే ప్రత్యేక పరిస్థితులు లేవు-అంతేకాకుండా పిటిషన్ను దాఖలు చేయడంలో ఒక సంవత్సరానికి పైగా వివరించలేని ఆలస్యం ఉంది-పిటిషను కొట్టివేయబడింది-వ్యాజ్యకాలీన ఉత్తర్వు.

ఆలస్యం/లోపాలు:

సుప్రీంకోర్టులో అప్పీలు దాఖలు చేయడానికి ప్రత్యేక అనుమతి కోసం పిటీషను-పిటీషను దాఖలు చేయడంలో ఒక సంవత్సరానికి పైగా ఆలస్యం కావడం-పిటీషనును స్వీకరించలేదు.

సివిల్ అప్పీలు అధికారపరిధి: ప్రత్యేక అనుమతి పిటీషనుల (C) నెంబర్లు 11293-11294/2001.

I.A.నెంబర్లు 4 మరియు 5/2001.

తో

C.M.W.P.నెం.35983/1999 లో అలహాబాద్ హైకోర్టు తేదీ 2.9.99 మరియు 12.1.2001 తేదీనాడు జారీచేసిన తీర్పు మరియు ఉత్తర్వు నుండి.

అవధ్ బెహారీ రోహత్గీ, అశోక్ K.శ్రీవాస్తవ, ప్రకాష్ K.సింగ్ పిటిషనర్ల తరపున.

డాక్టర్ A.M.సింఘ్వీ, మాణిక్ కరంజవాలా, R.N.కరంజవాలా, Ms.నందిని గోరే, అంకుర్ చావ్లా, హృషికేశ్ బరువా ప్రతివాదుల తరపున.

కోర్టు యొక్క ఈ క్రింది ఉత్తర్వు జారీ చేయబడింది:

2.9.1999 మరియు 12.1.2001 తేదీల హైకోర్టు ఆదేశానికి వ్యతిరేకంగా ప్రత్యేక అనుమతి పిటిషన్లు దాఖలు చేయబడ్డాయి (వాస్తవానికి ఇది 12.1.2001 గా కనుగొనబడింది). 10.7.2001 తేదీన అప్పీలు అనుమతి పిటీషన్లపై నోటీసు జారీ చేయబడింది. సరైన వాస్తవాలను కోర్టు దృష్టికి తీసుకురాలేదనే ఆరోపణపై నోటీసును ఉపసంహరించుకోవాలని ప్రతివాదులు IA లను దాఖలు చేశారు.

పక్షాల తరపు గౌరవ న్యాయవాదుల వాదనలు వినడమైనది.

మేము రెండు కారణాల వల్ల ఈ ప్రత్యేక అనుమతి పిటీషన్లను యోగ్యతల ఆధారంగా పరిగణనలోకి తీసుకోవడానికి మొగ్గు చూపడం లేదు; మొదటిది, ప్రత్యేక అనుమతి పిటీషన్లలో దాఖలు చేసిన పత్రాల నుండి సేకరించిన నోటీసు ఆధారంగా, 12.1.2001 తేదీన ఆక్షేపిత ఉత్తర్వు జారీ చేయబడిందని ఆదేశించబడింది; అది సరైనది అయితే ప్రత్యేక పిటీషన్లను దాఖలు చేయడంలో ఎటువంటి ఆలస్యం జరగలేదు మరియు తదనుగుణంగా గమనించబడింది. ఇప్పుడు, ఆక్షేపిత ఉత్తర్వు 12.1.2000 తేదీన జారీ చేయబడిందని మరియు 12.1.2001 తేదీన కాదని మరియు రికార్డులో ఉన్న ఆధారాలలో ఇది అచ్చులోపం కేసు కాదని మేము సంతృప్తి చెందాము. అందువల్ల, వివరించలేని ఒక సంవత్సరానికి పైగా ఆలస్యం ఉంది, అందువల్ల, ప్రత్యేక అనుమతి పిటీషన్లను ఆమోదించలేము. రెండవది, ఆక్షేపిత ఉత్తర్వు కేవలం వ్యాజ్యకాలీన ఉత్తర్వు మాత్రమే మరియు రిట్ పిటీషను ఇంకా పెండింగులో ఉంది. న్యాయస్థానం యొక్క ప్రక్రియకు స్పష్టమైన అన్యాయం లేదా దుర్వినియోగాన్ని నివారించడానికి ప్రత్యేక పరిస్థితులలో తప్ప, వ్యాజ్యకాలీన ఉత్తర్వులకు సంబంధించి రాజ్యాంగంలోని ఆర్టికల్ 136 ప్రకారం ఈ న్యాయస్థానం సాధారణంగా తన అధికారపరిధిని అమలు చేయదు. ఈ కేసులో మా జోక్యానికి హామీ ఇచ్చే ప్రత్యేక పరిస్థితులు మాకు కనిపించడంలేదు.

వ్యాజ్యకాలీన దరఖాస్తులు అనుమతించబడ్డాయి మరియు ప్రత్యేక అనుమతి పిటీషన్లు తదనుగుణంగా కొట్టివేయబడ్డాయి.

పిటీషన్లు కొట్టివేయబడ్డాయి మరియు IA లు అనుమతించబడ్డాయి.

అనువాదకులు–ARK

అనువదించిన ఆంగ్ల పేజీల సంఖ్య–2